# India - Germany Virtual Foreign Secretary-level Consultations

June 26, 2020

# భారత్-జర్మనీ వర్చువల్ విదేశాంగ కార్యదర్శి స్థాయి సంప్రదింపులు

జూన్ 26, 2020

భారత్-జర్మనీ విదేశాంగ కార్యదర్శి స్థాయి వర్చువల్ సంప్రదింపులు నేడు జరిగాయి. భారత్ విదేశాంగ కార్యదర్శి హర్ష్ వర్ధన్ శ్రింగ్లా మరియు జర్మనీ ఫెడరల్ విదేశాంగ కార్యాలయం స్టేట్ సెక్రటరీ శ్రీ మిగుయెల్ బెర్జర్ వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారం గురించి చర్చించారు, అలాగే పరస్పర ప్రయోజనం కలిగిన ప్రాంతీయ మరియు ప్రపంచ అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. కోవిడ్-19కు సంబంధించిన సవాళ్లను ఎదుర్కొనే విషయంలో ఔషధాలు, పరికరాలు మరియు సాంకేతికత సరఫరా సహా విస్తృత సహకారాన్ని ఇరు పక్షాలు సమీక్షించాయి. వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత పెంపొందించుకోవడానికి వారు అంగీకరించారు. అలాగే ఐక్యరాజ్యసమితి(యూఎన్) భద్రతా మండలి(2021-22)లో భారత్‌కు సభ్యత్వం రానుండటం, జీ20 అధ్యక్షత(2022) మరియు యూఎన్ భద్రతా మండలిలో జర్మనీ ప్రస్తుత సభ్యత్వం ఇంకా యూరోపియన్ యూనియన్‌కు త్వరలో అధ్యక్షత వహించనుండటం నేపథ్యంలో సంప్రదింపులు ఆరంభించారు.

**న్యూఢిల్లీ**
**జూన్ 26, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.